జ్ఞానమాలలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

స్ఫూర్తి ప్రదాతలు పూలే, అంబేద్కర్

కోల్‌సిటీ, డిసెంబర్ 29: మహాత్మా జ్యోతీరావు పూలే, బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్ అన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సం ఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలో పూలే, అంబేద్కర్ జ్ఞానమాల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్ఞానమాల కార్యక్రమం నిర్వాహకులను అభినందించారు. నాతరి రాయమల్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నూనె కొమురయ్య, బొంకూరి మధు, బూడిద రాజయ్య, అర్నకొండ వెంకటేశ్వర్లు, కొంకటి లక్ష్మణ్, సతీశ్, ఇరుగురాల కిష్టయ్య, శనిగరపు రామస్వామి, పంజా అశోక్, నర్సింగరావు, పోగుల రంగయ్య, శశిభూషణ్, శనిగరపు చంద్రశేఖర్, రవికుమార్, కాసిపాక రాజమౌళి పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకోం

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రామగిరి, డిసెంబర్ 29: బీఆర్ఎస్ పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ హెచ్చరించారు. సెంటినరీకాలనీలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇద్దరు పోలీస్ అధికారులు ఓ కాంగ్రెస్ నాయకుడి ఇంటికి వెళ్లి సన్మానం చేయించుకోవడం సరికాదన్నారు. అధికారులు పారదర్శంగా ఉండాలె తప్ప, కాంగ్రెస్ నాయకులకు ఊడిగం చేస్తే ప్రజలకు చట్టాలపై నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. తమ నాయకుడు పుట్ట మధూకర్‌పై విమర్శలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు మాదరవేణి కుమార్, పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, కొండవేన ఓదెలు, మేడగోని రాజన్న, తిరుపతి, ప్రశాంత్, గద్దల శంకర్, రాజు, అనిల్, సాకేత్, మహేందర్ పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 29: పరుశురాంనగర్‌కు చెందిన నిరుపేద దాసరి నర్సయ్య కుటుంబానికి ఆదివారం పీఎన్ ఆర్ చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు 25కిలోల బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు పెంద్రు డిలైట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మారం రాజ్‌కుమార్, కోశాధికారి జీవన్‌రెడ్డి, వలంటీర్లు ఉన్నారు.

ఎటు చూసినా ఇసుక దిబ్బలే

కాల్వశ్రీరాంపూర్; డిసెంబర్29: మండలంలోని పలు గ్రామాలకు సాగు నీరందించే హుస్సేన్‌మియా వాగు ఎండిపోయింది. ఎటు చూసినా ఇసుక దిబ్బలే దర్శనమిస్తున్నాయి. వాగును నమ్ముకొని వరి వేసుకుందామనుకున్న రైతుల ఆశలు అడియాసలయ్యాయి. వాగు ఎండిపోతుండడంతో యాసంగి నారుపోసుకునేందుకు రైతులు చేతి బోర్లు వేసుకున్నా అవి కూడాఎత్తిపోతున్నాయి. దీంతో పలు గ్రామాల ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి, మడిపల్లి, మంగపేట, గంగారం, కూనారం, కాల్వశ్రీరాంపూర్, పెద్దరాత్‌పల్లి, చిన్నరాత్‌పల్లి వరకు ఉన్న రైతులు హుస్సేన్‌మియా వాగులోకి కాల్వనీళ్లు వస్తాయని నమ్ముకొని వరి నార్లు పోసుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో వాగు ఎండిపోయింది. మండలంలోని పలు గ్రామాల్లో వాగు ప్రాంతం వెంట సుమారు 15 వేల నుంచి 20 వేల ఆయకట్టు ఉంటుంది. వాగులోని నీళ్లు విడుదల చేస్తేనే 15 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. నీళ్లు రాకపోతే సాగు ప్రశ్నార్థకమే. కాల్వనీళ్లు వస్తాయని ఆశపడ్డ రైతులు వాగు ఎండిపోవడంతో నార్లు పోసుకోవాలా వద్దా అనే ఆలోచనలో పడ్డారు. ప్రభుత్వం స్పందించి వాగులోకి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

చిన్నరాత్‌పల్లి వద్ద ఎండిన హుస్సేన్‌మియా వాగు

- ఎండిన హుస్సేన్‌మియా వాగు
- ఎత్తిపోతున్న బోర్లు
- ఆందోళనలో రైతాంగం
- ఆయకట్టు సాగు ప్రశ్నార్థకమే

వాగులకు నీళ్లు విడుదల చేయాలె

నాకు వాగు పక్కన ఎకరం పొలం ఉంది. వాగుల నీళ్లుంటేనే పంట పండినట్లు లేకపోతే పంట ఎండిపోవుడే. వాగులకు నీళ్లు వస్తయని నమ్మి నారుపోసుందామనుకున్న. తీరా సమయానికి వాగు ఎండిపోయింది. వేరే రైతు బోరు నుంచి నీళ్లు తీసుకుని నారు సోసుకునేందుకు రబ్బరు పైపు కొన్న. నారుమడికి నీళ్లు పెట్టేందుకు పోతున్న. వాగులకు నీళ్లు వస్తే ఏబాధ ఉండదు.వాగులోకి నీళ్లు విడుదల చేయాలె.

సల్పాల రాజయ్య. రైతు. చిన్నరాత్‌పల్లి (కాల్వశ్రీరాంపూర్)

అనారోగ్యం తాళ లేక..

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 29 : గోదావరిఖనిలోని గణేశ్ నగర్‌కు చెందిన నాగసత్యనారాయణ(58) అనారోగ్యం తాళ లేక గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. టూటౌన్ సీఐ ఎన్ ప్రసాద్‌రావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గణేష్‌నగర్‌కు చెందిన సత్యనారాయణ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన సత్యనారాయణ ఆదివారం ఇంట్లో చెప్పి బయటికి వెళ్లాడు. గోదావరి బ్రిడ్జిపై తన ద్విచక్రవాహనాన్ని నిలిపి ఆధార్‌కార్డును అక్కడ పెట్టి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య జయప్రద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సత్యనారాయణకు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

విహార యాత్రకు విద్యార్థులు

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 29: తారుపల్లి హైస్కూల్ విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వెళారు. యాదగిరిలోని స్వర్ణగిరి, హైదరాబాద్‌లోని గోల్కొండ కోట, బిర్లామందిర్, సైన్స్ మ్యూజియం, ప్లానిటోరియం, సచివాలయాన్ని సందర్శించి నట్లు హెచ్ఎం తెలిపారు.

మలిసంధ్యలో మళ్లీ కలుసుకొని

మాట్లాడుతున్న రిటైర్డ్ కార్మికుల ప్రతినిధి

రామగిరి, డిసెంబర్ 29: సింగరేణిలో సుధీర్ఘ కాలం పని చేసి విరమణ పొందిన రిటైర్డ్ కార్మికులు అంతా ఒకచోట చేరారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీకాలనీలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పుడు గనుల్లో పని చేసిన కాలంలోని అనుభూతులు, నేటి పరిస్థితులు, ఆరోగ్య పరిస్థితులపై చర్చించుకుంటూ ఆనందంగా గడిపారు. వేడుకకు ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లును ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఆర్జీ-3లో ఒక రెస్ట్ హాల్ నిర్మించాలని, సంస్థ నుంచి వచ్చే ఉత్తర్వులు రిటైర్డు కార్మికులకు అందేలా చూడాలని, సీపీఆర్ఎంఎస్ స్కీం ₹20లక్షల ఇన్సూరెన్సుకు పెంచాలని, రిటైర్డ్ ఉద్యోగి లేదంటే అతని భార్య చనిపోతే ప్రతి ఒక్కరూ రూ.100 ఆర్థిక సాయం కింద అందించాలని తీర్మానించారు. 2016 నుంచి గ్రాట్యుటీ ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని, దిగిపోయిన కార్మికులకు ఒక్కొక్కరికి 150 గజాల ఇంటి స్థలం ఇప్పించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని జీఎంను కోరారు. ఇక్కడ నిర్వాహకులు గౌతం శంకరయ్య, వేగోలపు మల్లయ్య, సురభి ప్రసాద్, రాజు, సమ్మయ్య, తోట మొండయ్య, సత్యనారాయణ, జగదీష్, పాముల శేషగిరి, గజెల్లి వెంకన్న, చెల్కల జవహర్, కొప్పుల రవీందర్ రావు, అధిక సంఖ్యలో రిటైర్డు కార్మికులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ట్రినిటి విద్యార్థులు

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 28 : సీఎం కప్-2024 క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల సుల్తానాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి సబ్-జూనియర్ బాక్సింగ్ పోటీల్లో ట్రినిటి హైస్కూల్ విద్యార్థులు ఎ. సుశాంత్, బీ ఆధ్వత్ శివ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి ఆదివారం అభినందించారు. హైదరాబాద్‌లో వచ్చే వారం నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో జిల్లా నుంచి ట్రినిటి స్కూల్ విద్యార్థులు పాల్గొనున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ పీఈటీ రాకేశ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

పుస్తకాల పంపిణీ

సుల్తానాబాద్, డిసెంబర్ 29: స్థానిక అంబేద్కర్ భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాహిత్య జీవిత చరిత్ర పుస్తకాలను సీనియర్ నాయకుడు సంకెనపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకరయ్య తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య, ఆసంపల్లి వాసు, బచ్చలి రాజయ్య, తిప్పారపు దయాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విభాగాల కమిటీలను ప్రకటించారు. రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా సంకెనపల్లి లక్ష్మణ్, బీసీ హాస్టల్ అధ్యక్షుడిగా అన్వేశ్, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, ఎస్సీ హాస్టల్ అధ్యక్షుడిగా పెద్ది వంశీ, ప్రధాన కార్యదర్శిగా వినయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిరుపేదకు ఆర్థికసాయం

పాలకుర్తి, డిసెంబర్29: భామ్లనాయక్‌తండా పరిధి రాజీవ్‌తండాలోని నిరుపేద కుటుంబానికి మాజీ సర్పంచ్ బదావత్ రాజునాయక్ దంపతులు అండగా నిలిచారు. తండాకు చెందిన అలోతు రాజు, సునీత దంపతులకు ఇద్దరు కూళ్లు ఉన్నారు. రాజు మృతి చెందాడు. స్పందించిన మాజీ సర్పంచ్ రాజునాయక్‌దంపతులు కే, 8 వేల చొప్పున 15 ఏళ్లపాటు పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేస్తున్నట్లు ప్రకటించారు. మొదటి సంవత్సరం పోస్టాపీసు ధ్రువీకరణ పత్రాన్ని రాజు భార్య తల్లి సునీతకు అందజేశారు. ఇస్టావత్ సమ్మయ్య, పుల్‌చంద్, నగావత్‌కిషన్, బదావత్ అంజి, ఇస్లావత్ శామ్యూల్ పాల్గొన్నారు.

పత్రాలు అందజేస్తున్న రాజునాయక్ దంపతులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

CHANGE OF NAME
Arvapalli Shobha Rani, W/o. Umapathi (old Name) H.No. 6-12-19/A, V/o. Kothapalli, Gambhiraopet Mandal, Rajanna Sircilla Dist. My Name Was Changed to ARVAPALLI SHOBHA W/o. UMAPATHI (New Name)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

చిత్తశుద్ధితో టీబీజీకేఎస్ పోరాటం

గోదావరిఖని, డిసెంబర్ 29: బొగ్గు గని కార్మికుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం చిత్తశుద్ధితో పోరాటం చేస్తున్నదని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య పేర్కొన్నారు. స్థానిక టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన జీడీకే 11 ఇంక్లైన్ సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ కుట్రలకు రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆరోపించారు. అనంతరం జీడీకే -11 ఇంక్లైన్ పిట్ కమిటీని ఎన్నుకున్నారు. పిట్ కార్యదర్శిగా వాసర్ల జోసఫ్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా చంద్రు శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శిలుగా పల్లె సురేందర్, సాయిచరణ్‌లను ఎన్నుకున్నారు. ఇక్కడ టీబీజీకేఎస్ కేంద్ర కార్యదర్శి మోదుంపల్లి రాజేశం, అధికారప్రతినిధి పర్లపెల్లి రవి, డివిజన్ ఉపాధ్యాక్షుడు వడ్డెపల్లి శంకర్, కేంద్ర కోశాధికారి ఎల్ వెంకటేశ్, చెల్పూరి సతీశ్, కొండ్ర అంజయ్య, పర్లపెల్లి అభిషేక్, బొగ్గుల సాయి, మీస రాజు ఉన్నారు.

డీటీఎఫ్ ఆత్మీయ సమ్మేళనం

పాలకుర్తి, డిసెంబర్29: బుగ్గరామస్వామి ఆలయం వద్ద ఆదివారం ఉమ్మడి రామగుండం మండలం డీటీఎఫ్ పూర్వ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుదీర్ఘకాలం ఉమ్మడి రామగుండం మండలంలో పనిచేసిన డీటీఎఫ్ ఉపాధ్యాయులు సుమారు 100 మంది ఒకచోట కలుసుకున్నారు. సంఘం నిర్మాణం, ఉద్యమ నేపథ్యంపై చర్చించుకున్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాంకిషన్‌రావు, సంతోష్‌రెడ్డి, కానుగంటి రాజమౌళి, శంషోద్దీన్, బయ్యపు సుదర్శన్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు భూమయ్య, రవీందర్‌కుమార్, ముగ్దుం మోయినొద్దీన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఫర్టిలైజర్ సిటీ : వేదికపై జనగామ జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థులు

కమాన్‌పూర్ : వేదికపై శారద విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 29: నగరంలోని 9వ డివిజన్ జనగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(పెద్దబడి) 1992-93 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 31ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. రోజంతా ఉత్సాహంగా గడిపారు. మరో 30 ఏళ్లు గుర్తుండేలా ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన గురువులు పీ భూమయ్య, జీ కిషన్‌రావు, సయ్యద్ సలీం, ఆర్ విశ్వనాథంలను సన్మానించి పాదాభివందనం చేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు సతీశ్‌బాబు, చంద్రశేఖర్, హరిబాబు, జీ లక్ష్మణ్, ఎండీ రజాక్, నవీన్, ఎస్ రమేశ్, వొజ్జల వెంకటేశ్వర్లు, నవీన్, పూర్ణచందర్, జనగామ రవి, శరవందు, మహేశ్, ఊర్మిళ, గౌసియాబేగం, రజిని, పద్మ, శరవందు, శ్రీవాణి, తదితరులు ఉన్నారు.

కమాన్‌పూర్, డిసెంబర్ 29: జూలపల్లిలోని శారదా విద్యానికేతన్ పాఠశాల 2006-07 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అంతా ఒకే చోట చేరి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

కరాటే పోటీల్లో పతకాలు

జ్యోతినగర్(రామగుండం), డిసెంబర్ 29: బెల్లంపల్లిలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో జపాన్ షిటోరియా కరాటే స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. కలర్‌బెల్ట్ కటాస్ విభాగంలో ఎం కార్తికేయన్, వాస్యశ్రీ బంగారు పతకం సాధించగా, డీ అక్షిత్, అనున్య, శివాశిష్, జశ్రిత, ప్రభవ్, ఎన్ మితాలి, జీ ప్రజ్ఞ, ప్రవో ప్రతియపటేల్, ఎం తనుశ్, నిహాల్ నందన్‌లు వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భగా విజేతలను కరాటే కోచ్ శ్రీనివాస్, కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, సెక్రటరీ ఎం రమేశ్, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, నిదిశ్, రోహిత్‌కుమార్ అభినందించారు.

దాతకు సన్మానం

ముత్తారం, డిసెంబర్ 29: ఖమ్మంపల్లిలో శ్రీ సీతారామాంజనేయ ఆలయ నిర్మాణానికి పెద్ద మొత్తంలో విరాళం అందించిన కొత్తపల్లి మధుకర్ గౌడ్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం సన్మానించారు. ఇక్కడ కమిటీ సభ్యులు పెట్టెం నారాయణ, తీర్థాల స్వామి, తీర్థాల మల్లయ్య, అల్లం లక్ష్మీరాజం, పెట్టెం లింగయ్య, జంభోజు రమణయ్య, బగ్గని రవీందర్ , తీర్థాల విజయ్ పాల్గొన్నారు.

ప్రజల భద్రతే లక్ష్యం

మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 29: కమిషనరేట్ పరిధిలోని పోలీసులు ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ తెలిపారు. రామగుండం కమిషనరేట్‌కు నూతనంగా ఎంపికైన ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లకు కమిషనరేట్ హెడ్‌క్వార్టర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో సీపీ పాల్గొని మాట్లాడారు. ఎక్కడ చట్టవిరుద్ధ కార్యకాలపాలు జరిగినా, పౌరుల భద్రతను నిర్ధారించడంలో క్యూఆర్‌టీ బృందాలు వ్యూహాత్మకంగా నివారించనున్నట్లు తెలిపారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, సంపత్, ఆర్ఎస్ఐలు ఉన్నారు.

ఉప్పరపల్లి వాసికి డాక్టరేట్

ఓదెల, డిసెంబర్ 29: ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పల్లె క్రాంతి రాజుకు డాక్టరేట్ పట్టా లభించింది. శాతవాహన విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతి రాజు జేఎన్‌టీయూ ప్రొఫెసర్ కృష్ణ మోహన్ పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ మొమోర్డీకా చారన్షియా ఆన్ ఫార్మకొకైనెటిక్స్ అండ్ ఫార్మాకోడైనమిక్స్ ఆఫ్ ఓరల్ హైపో గ్లైసిమిక్ డ్రగ్స్ ఇన్ డయాబెటిక్ ర్యాట్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ పరిశోధన మధుమేహ వ్యాధిగ్రస్తుల చికిత్సలో ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రాంతి రాజును శాతవాహన విశ్వవిద్యాలయం వీసీ ఉమేశ్‌కుమార్, రిజిస్ట్రార్ వరప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిషోర్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీశైలం, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. క్రాంతి రాజు గతంలో చేసిన డయాబెటిస్ పరిశోధనకు గాను పేటెంట్ కూడా లభించింది.

ఎస్సీలకు న్యాయం చేయాలి

జ్యోతినగర్, డిసెంబర్ 29: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ కులాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం చేకూర్చాలని మాదిగ మిత్రమండలి జిల్లా అధ్యక్షుడు భూషపాక సంతోష్ మహరాజ్ అన్నారు. ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎన్టీపీసీ, గోదావరిఖని మిత్రమండలి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ జనాభా ప్రతిపాదికన 25 శాతానికి పెంచాలన్నారు. ఇక్కడ అడ్‌హక్ కమిటీ సభ్యులు నెరవెట్ల నర్సయ్య, ప్రభుదాస్, మంద రాజమౌళి, గంగారం, మిట్టపల్లి సతీశ్ కుమార్, గొర్రె రాజు, వినయ్‌కుమార్, చిరంజీవి, రాకేశ్ ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

కమాన్‌పూర్, డిసెంబర్ 29: నాగారం, రొంపికుంట గ్రామాల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను మండలకన్వీనర్ సిరిసిల్ల శంకర్, అధ్యక్షుడు కుక్క రవీందర్ ప్రకటించార. నాగారం గ్రామ అధ్యక్షునిగా చిప్పకుర్తి నర్సింగం, రొంపికుంట అధ్యక్షునిగా పులిపాక మొండయ్యతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానకి కృషి చేస్తామని తెలిపారు.

విరాళాలు అందజేత

ధర్మారం, డిసెంబర్29: మండల కేంద్రంలోని మల్లన్న గుట్టపై ఉన్న శ్రీ పర్వతాల మల్లన్న ఆలయ అభివృద్ధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. జక్కన్నపల్లికి చెందిన దుర్గం మల్లేశం రూ.5,016, ప్రభుత్వ ఉపాధ్యాయుడు చింతపండు శేఖర్ రూ.1,516, పోస్టుమేన్ తోడేటి మోహన్ రూ.1,016లను ఆలయ కమిటీ చైర్మన్ ఆవుల రాజేశం, కోశాధికారి దాగేటి శంకరయ్యకు ఆదివారం అందజేశారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

జూలపల్లి, డిసెంబర్ 29 : బాలరాజ్‌పల్లిలో పుట్ట పోశమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయం శిథిలావస్థకు చేరింది. ఈ క్రమంలో భూత్కూరి రాయమల్లు, ఆయన కొడుకులు పోచమల్లు, వెంకటేశ్, నర్సింగం, తిరుపతిని గ్రామస్తులు సంప్రదించారు. ఆలయ పునర్నిర్మాణానికి రూ. 2 లక్షలు ఖర్చు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అడువాల తిరుపతి, నాయకులు అట్ల రాజయ్య, గసిగంటి జనార్దన్, కొట్టె సంజీవ్, కొల్లూరి రాములు, కోరుకటి భూమయ్య, కుంటూరి స్వామి, లచ్చయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖో-ఖోపోటీలకు ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 29: సీఎం కప్-2024 రాష్ట్ర క్రీడా పోటీకలు రాఘవాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ఖో-ఖో పోటీల్లో పెద్ది శ్రీనిత్య, కుంట ప్రణీత, గాయత్రి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం హన్మంతు, పీడీ శైలజ తెలిపారు. ఈమేరకు ఆదివారం వారిని అభినందించారు. ఈనెల 30 నుంచి 2025 జనవరి 2 వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

జాతీయ యోగా పోటీల్లో ప్రతిభ

ధర్మారం, డిసెంబర్ 29: బెల్లంపల్లిలో ఇండియన్ యోగా స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి యోగా చాంపియన్ షిప్ -2024 పోటీల్లో ధర్మారం పతంజలి యోగా సమితి సభ్యులు ప్రతిభ చూపారు. పురం శెట్టి స్వర్ణలత ప్రథమ, బొమ్మవరం వేణుగోపాల్ రావు ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి నిర్వాహకులు ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేతలను యోగా సేవా సమితి గురూజీ దంపతులు జంగిలి సుధాకర్, మంజుల అభినందించారు.

కవి బియ్యని తిరుపతికి పురస్కారం

రామగిరి, డిసెంబర్ 29 : విజయవాడలోని అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం కేబీఎన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం నిర్వహించారు. ఇందులో జరిగిన కవి సమ్మేళనంలో మంథని జేఎన్టీయూలో సెక్యూరిటీగార్డ్‌గా విధులు నిర్వహించే తిరుపతి తెలుగు తల్లిపై కవిత గానం చేశారు. అతిథులు, కవులు కళాకారులు సినీ రచయితలు ఆయనను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎంజీ భువేశ్వర్ రావు, రసరాజుశ్రీ, చన్న వెంకట్రామయ్య , శశిరేఖ ధర్మదేవ ప్రసాద్, భువన చంద్ర, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, పలువురు సినీ గేయ రచయితలు, తెలంగాన కవులు గోరటి వెంకన్న. సుద్దాల అశోక్ తేజ తదితర